# సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్ (విజన్ ఆంధ్ర)



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి , తోట అనిల్ , ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , కర్రె పద్మ లు సోమవారం రోజున ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. "కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై అధికారులు, విద్యాశాఖ వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసు కోవాలని అధికారులకు బిజెపి కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్రె పద్మ , బండ రమణారెడ్డి , తోట అనిల్ లు విజ్ఞప్తి చేశారు




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

మంగళవారం 09 జూన్ 2026 పేజీలు : 9


# వినూత్న నిరసన



టీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద

**ధర్నా**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూన్ 08.

తెలంగాణ రక్షణ సేన పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తెలంగాణ ధర్నా చౌక్ లో గ్యాస్ ధరలు తగ్గించాలని వినూత్న నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ హరిప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఒకవైపు ఆడవారికి అండగా ఉంటామంటూ బూటకపు ప్రకారం చేస్తూ గ్యాస్ ధరలు పెంచి పాత రోజుల విధంగా కట్టెలు పోయే దిక్కు అయ్యే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఈరోజు కరీంనగర్ లో స్థానిక తెలంగాణ చౌక్ లో ఈరోజు కట్టెల పొయ్యి మీద వంట చేసుకుని తమ నిరసనను తెలియజేశారు. మోడీ గారి ప్రభుత్వం వచ్చినప్పటినుండి గ్యాస్ ధరలను మూడు నెలలోనే మూడు విడతలుగా పెంచి బడుగు బలహీన వర్గాల నడ్డి విరిచే విధంగా పని చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించి నిరుపేద ప్రజలకు అండగా ఉండాలని వారు అన్నారు లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం ఉంటుందని వారు అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రాకుండా చూడండి

## మైనింగ్ శాఖ ప్రొఫైల్ సిద్ధం చేయాలి..

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూన్ 08

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ) సమావేశంలో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల నిర్మాణంతో పాటు జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు కూడా ఇసుక కొరత తలెత్తకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక సరఫరా ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మైనింగ్ శాఖ సమగ్ర ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపొందించి సమర్పించాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువులు, కాలువల్లో పూడిక తొలగింపు (డీసిల్టేషన్) పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో ఇసుక నిర్వహణ, సరఫరా, పూడిక తొలగింపు తదితర ఐదు కీలక అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసాచారి, సీపీఓ రాందత్తారెడ్డి, మైనింగ్ శాఖ ఏడి వెంకటరెడ్డి, డీపీఓ జగదీశ్వర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# హరీష్ రావు మాటలన్నీ అబద్ధాలే!!

"

**రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి**
**అబద్ధాల దిట్ట కేసీఆర్ కుటుంబం**
**'కాళేశ్వరం' కూలేశ్వరం అయ్యింది**
**శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు చెక్కుచెదరలేదు**
**వరి వేస్తేఉరి అన్న వాళ్లు..**
**రైతు సంక్షేమం గురించి మాట్లాడుతారా?**
**వరంగల్ డిక్లరేషన్ మార్క్ ఏకకాలంలో**
**రూ.2 లక్షల రుణమాఫీ**
**గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు,**
**2 రోజుల్లోనే ఖాతాల్లోకి డబ్బులు**
**కేంద్రం కాదన్నా రూ.3500 కోట్లతో**
**మక్కల కొనుగోలు చేసిన ప్రజా ప్రభుత్వం**
**మంత్రుల పర్యటనలు కనబడడం లేదా?**
**మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే**
**ప్రభుత్వ విప్ విజయరమణ రావు**

"



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 8 (విజన్ ఆంధ్ర) :
పెద్దపల్లిలో సోమవారం కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రతిపక్ష బిఆర్ఎస్ వైఖరిపై నిప్పులు చెరిగారు. సీనియర్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం నాటి సమావేశంలో మాట్లాడిన మాటలన్నీ పచ్చి అబద్ధాలని, అసత్యాలనే పదే పదే చెప్తూ నిజం చేయాలనుకోవడం ప్రజాస్వామ్యానికే విడ్డూరమని ఆయన తీవ్రంగా ఖండించారు. నాడు అధికారంలో ఉండి 'వరి వేస్తే ఉరే' అంటూ అన్నదాతల గుండెల్లో గునపాలు దించిన బిఆర్ఎస్ నాయకులు, నేడు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం రైతులను అప్పుల ఊబిలో నెట్టి, బ్యాంకుల్లో డిఫాల్టర్లుగా మార్చితే... నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రైతన్నల కన్నీళ్లు తుడిచిందని భావోద్వేగంగా గుర్తుచేశారు. ఈ యాసంగిలో కేంద్రం పరిమితులు విధించినా, ఏకంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతు పక్షపాతిగా నిలిచామని, అలాగే కేంద్రం నిరాకరించినా రూ. 3500 కోట్ల బడ్జెట్‌తో మక్కలను కొనుగోలు చేసి ఆ సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. గతంలో క్వింటాలుకు 10 కిలోల చొప్పున తరుగు పేరిట రైతుల నడ్డి విరిచిన చరిత్ర బిఆర్ఎస్‌ది అయితే, నేడు గింజ కటింగ్ లేకుండా పంటను కొని, కేవలం రెండు రోజుల్లోనే నగదు జమ చేస్తూ అన్నదాతకు కాంగ్రెస్ వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు సందర్శించడం లేదన్న హరీష్ రావు వ్యాఖ్యలను తిప్పికొడుతూ... ఇటీవలె పెద్దకలవల కేంద్రంలో పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి తామంతా స్వయంగా సమీక్షలు నిర్వహించిన విషయాన్ని కళ్లకు కట్టారు. కేసీఆర్, హరీష్ రావులు తామే ఇంజనీర్లుగా మారి రూ. లక్ష కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కూలేశ్వరంగా మారి ప్రజల ఆశలను ఆవిరి చేసిందని, కానీ నాటి కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎల్లంపల్లి, జూరాల, కడెం ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరకుండా నిలిచి కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు సజీవ సాక్ష్యాలుగా నిలిచాయని కొనియాడారు. కేసీఆర్ కుటుంబం ఇకనైనా అబద్ధాల రాజకీయాన్ని పక్కనబెట్టి ప్రభుత్వానికి హుందాగా సలహాలు ఇవ్వాలని హితవు పలుకుతూ... నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని విజయరమణ రావు ధీమా వ్యక్తం చేశారు



# అల్లీపూర్ బీజేపీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

### జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి

జగిత్యాల ఆర్ సి జూన్ 08(విజన్ ఆంధ్ర )
అల్లిపూర్ నూతన శక్తి కేంద్రం అధ్యక్షునిగా ఇనుకుర్తి మణికంఠను పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. 50 బూత్ అధ్యక్షులుగా పోలా రమేష్, 51 భూత అధ్యక్షులుగా సిరిపురం ఆనంద్,52 భూత అధ్యక్షులుగా పళ్ళ రామకృష్ణ, 53 బూత్ అధ్యక్షుడు సిగ్గిరెడ్డి సురేష్. ఐటీ సెల్ అధ్యక్షులు గా హ్యాపీవర్ రచన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక సీనియర్ నాయకులు అంగడి పరమేశ్వర్,బాలె చంద్రశేఖర్, గొడ్డలి రాజశేఖర్, రాయిల్ల మల్లికార్జున్, గెల్లే రమేష్, గొడ్డల్లా గోపాల్, శ్రీరాములు ఆదర్శ్ ఆధ్వర్యంలో ఎన్నుకోగా వారికి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి శుభాకాంక్షలు తెలియజేసారు.

# అన్నదానం



మెట్‌పల్లి జూన్ 08 (విజన్ ఆంధ్ర):
కీ "శే " ఫెరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం సందర్బంగా మిత్రులా సహకారం తో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా మిత్రులు రవి మాట్లాడుతూ కీ "శే " ఫెరోజ్ ఖాన్ ఎప్పుడు సేవ కార్యక్రమంలో ముందు ఉండేవారని ప్రతి రోజు మెట్ పల్లి బస్సు డిపో ప్రాంతంలో ఉదయం నిరుపేదలకు కూలీలకు టిఫిన్ అందించేవరని కీ "శే " ఫెరోజ్ ఖాన్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో రవి. విలోక్. రాజేష్. శేఖర్. వెంకటేష్. అనిల్. అజార్. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# సంకెపల్లి గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్



వేములవాడ అర్బన్ జూన్ 08 (విజన్ ఆంధ్ర )
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్య క్రమం కింద ఈరోజు వేము లవాడ మండలం, సంకెపల్లి గ్రామంలో టీబి ఎక్సరే క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్ గారు, జిల్లా వైద్యాధికారి డా. రజిత ఆదే శానుసారం, డా. దివ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈరోజు (08-06-2026) నిర్వహించిన క్యాంపులో 78 మంది హై-రిస్క్ వ్యక్తులకు ఎక్సరే పరీక్షలు నిర్వహించి, క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంకెపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పర్శరామ్, ఉపసర్పంచ్ పండుగ శంకరయ్య పంచాయతీ కార్యదర్శి వినోద్ , వార్డు సభ్యులు, టీబీ సూపర్వైజర్లు మహిపాల్, జేత్య, గంగాధర్ ( ఎస్ టి ఎస్ ), ఎక్సరే, టెక్నీషియన్ బాలు, టీబీ నోడల్ హెచ్ ఎస్,పి. రాజయ్య, హెచ్ ఎ శ్రీనివాస్, విక్రమ్ అంమ్స్, పద్మజరాణి,సంధ్య, అలాగే ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సహజ ప్రకృతి పద్ధతి లో పంటలు సాగు చేయాలి





### వ్యవసాయ అధికారి భాస్కర్

ఓదెల జూన్ 08,(విజన్ ఆంధ్ర)
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల, నాంసానిపల్లి,కొమిర,జీలకుంట,శానగొండ, రూపునారాయణపేట,ఇందుర్తి,గోపరపల్లి, హరిపురం,పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ పంచాయతీల్లో సోమవారం మండల అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన అస్థిర వర్షాలు నమోదు అవుతాయన్నారు. రైతులు ఆరుతడిపంటలు, తక్కువ నీరు ద్వారా పండే పంటలు వేసుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంట వేసే రైతులు మధ్యకాలిక,స్వల్పకాలిక వరి రకాలను వేసుకోవాలని సూచించారు. కేతి బచావో అభియాన్ లో భాగంగా రైతులు సాగు నేలను కాపాడుకోవాలన్నారు. పంట వ్యర్థాలు కాల్చకుండా భూమి లో కలియదున్నాలన్నారు. అధికమైన ఎరువులు, పురుగుమందులు,గడ్డి మందులు స్ప్రే చేయకుండా సహజ ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పంటల సాగు చేయాలన్నారు. దీని ద్వారా భూసారం పెరుతుందన్నారు. భవిష్యత్తు తరాలకు సారవంతమైన వ్యవసాయ భూములను ఇవ్వాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన



వేములవాడ టౌన్ జూన్ 08 (విజన్ ఆంధ్ర )
వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు సోమవారం వేములవాడ పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డ్ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై వార్డ్ ప్రజలతో మాట్లాడి ఇక్కడి ప్రధాన సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే వర్షాకాలం దృశ్యా వార్డ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ తరపున అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళ సంఘాల్లో లేని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెండే పర్శరాములు, నలిగేటి లింగయ్య, మమతతో పాటు వార్డు ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అనుమతిలేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దులి

### ఎబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పూజం కార్తీక్ డిమాండ్



రాజన్న సిరిసిల్ల, జూన్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో): జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పూజం కార్తీక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే శిశు తరగతుల నుంచి పదో తరగతి వరకు బోధన కొనసాగిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు లేని పాఠశాలల నిర్వహణ చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అనుమతులు లేని పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గుర్తింపు లేని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్యపై అధికారులు స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పూజం కార్తీక్ హెచ్చరించారు

# కస్తూర్బాలో పాఠశాలకు గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కథలాపూర్ జూన్ 8(విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-2027 కి గాను ఇంటర్ లో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంగ్లీష్ బోధించుటకు మహిళా గెస్ట్ లెక్చరర్ నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఎ.లావణ్య తెలిపారు.కంప్యూటర్ సైన్స్ బోధించుటకు గాను విద్యార్హతలు B.E/B.Tech(CSC/IT)/MCA/Msc computers/MS.IT/MSIS చదివిన వారు, ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుటకు గాను MA English& B.Ed అర్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు అర్హత పత్రాలతో పాటు పూర్తి బయోడేటా ను తీసుకొని జూన్ 11 వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోపు కస్తూర్బా గాంధీ విద్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ ఎ.లావణ్య తెలిపారు.

# రాచర్ల బొప్పాపూర్‌లో సందడి చేసిన సినీ నటుడు శ్రావణ్

### స్వగ్రామ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న నటుడు

### బంధువులు, గ్రామస్థులతో ఆత్మీయంగా ముచ్చట



ఎల్లారెడ్డిపేట, జూన్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో):
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ప్రముఖ సినీ నటుడు శ్రావణ్ ఆదివారం సందడి చేశారు. గ్రామానికి చెందిన ముప్పవరం కుటుంబంతో ఆయనకు ఉన్న కుటుంబ అనుబంధం నేపథ్యంలో తల్లి, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు.గ్రామానికి చేరుకున్న శ్రావణ్, తన అమ్మమ్మ, తాతయ్యలు నివసించిన ఇంటిని సందర్శించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాను బాల్యంలో గడిపిన ప్రాంతాలు, స్నేహితులతో ఆడుకున్న ప్రదేశాలను పరిశీలిస్తూ పాత అనుభూతులను పంచుకున్నారు.అనంతరం గ్రామంలోని పలువురు బంధువులు, పరిచయస్తులు, గ్రామ పెద్దలను కలుసుకుని ఆత్మీయంగా పలకరించారు. తన తల్లి వసంత, కుటుంబ సభ్యులు చంద్రకళ, అర్జున్‌తో కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు.తన తాతకు సంబంధించిన ఎలకచెట్టు కాలువ సమీపంలోని వ్యవసాయ భూములను కూడా పరిశీలించి కుటుంబ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. శ్రావణ్ గ్రామానికి రావడంతో స్థానిక యువకులు, అభిమానులు, బంధువులు ఆయనతో ఫొటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలతో కలిసి కొంతసేపు గడిపిన శ్రావణ్, స్వగ్రామంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ప్రత్యేక అనుభూతిని వ్యక్తం చేసినట్లు స్థానికులు తెలిపారు.

# భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

### సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

### వర్షాల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన ఈవో రమాదేవి

వేములవాడ, జూన్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం రోజున స్వామివారిని దర్శించుకోవడం విశేషంగా భావించే భక్తులు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అలాగే పాఠశాలలు, కళాశాలల సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది.భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య కల్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతం, మహాలింగార్చన తదితర ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.వర్షాల నేపథ్యంలో ప్రత్యేక చర్యలుఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను ఆలయ ఈవో రమాదేవి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆలయ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ చల్లించి పరిశుభ్రత చర్యలు నిర్వహించారు. కోడె మొక్కులు, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూలైన్లను పరిశీలించి భక్తుల రాకపోకలు సజావుగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.అలాగే భక్తులకు తగిన త్రాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు అవసరమైన సేవలను అందించేందుకు ఆలయ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచారు.ఈ పరిశీలనలో డీఈఓ భాస్కర్ శర్మతో పాటు ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.










## గుర్తు తెలియని మృత దేహం లభ్యం



వేములవాడ,జూన్ 08( విజన్ ఆంధ్ర ):
వేములవాడ రూరల్ మండలం రుద్రవరం గ్రామం పాత మిడ్ మానేరు డ్యామ్ నందు ఒక గుర్తు తెలియని మగ శవం వయసు 55-60 ఉంటుంది కలదు.ఇట్టి మగ శవం కుళ్ళిన స్థితి లో కలదు. శవం షర్ట్, టవల్, డ్రాయర్ ధరించి వుంది.ఇట్టి గుర్తు తెలియని శవం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుంది.ఇట్టి శవం ని సంబందీకులు ఎవరైనా గుర్తిస్తే వేములవాడ రూరల్ పోలీస్ వారికి సమాచారం అందించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8712656417

## బదనకల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ నిర్వహణ




జూన్ 8 (విజన్ ఆంధ్ర)ముస్తాబాద్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, విద్య, వ్యవసాయం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు మరియు ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్ ఫారూక్, మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి అనూష, ఎంపీఓ అబ్దుల్ వాజిద్, ఏఈలు ఎం.డి. అజారుద్దీన్, భరత్, ప్రశాంత్ పాల్గొన్నారు.అలాగే గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు, సీఏలు, ఏఎన్ఎం, ఆశాలు,యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామ సభను విజయవంతం చేశారు.గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : కవ్వంపల్లి

### డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష ఆదరణ

### 42 మంది సమస్యలపై స్పందించిన కవ్వంపల్లి




మానకొండూరు జూన్ 8. విజన్ ఆంధ్ర
హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం వే2న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన “డయల్ యువర్ ఎమ్మెల్యే” కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా ఆలకించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 43 మంది ఫోన్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, పింఛన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ గోడును వినిపించారు.ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శ్రద్ధగా విని, వాటిపై సమగ్రంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, కొన్ని సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, ప్రజలు వెల్లడించిన అత్యవసర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత మండల స్థాయి అధికారులకు కూడా సమాచారం అందించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్టు డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గానికి పెద్ద ప్రాజెక్టులు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్ , బెజ్జంకి మండలానికి 100 కోట్లతో వ్యవసాయ కళాశాల, మానకొండూర్ లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు సాగుతున్నాయని చెప్పారు. ప్రధాన సమస్యగా మారిన గుండ్లపల్లి-కొత్తూర్ రోడ్ పనులు వేగవంతం, నిధుల మంజూరు విషయం ముఖ్యమంత్రి దృష్టికి ఇదివరకే తీసుకువచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కు డిమాండ్ విపరీతంగా పెరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం వల్ల ఇందిరమ్మ ఇళ్ల కోసం అన్ని గ్రామాల నుంచి డిమాండ్ పెరిగిందని ఆయన వివరించారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతుంటే కొందరు వ్యక్తులు వాటికి ఆటంకాలు సృష్టిస్తుండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిని నిలిచిన వే2న్యూస్ యాజమాన్యాన్ని డాక్టర్ కవ్వంపల్లి అభినందించారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం

### పేదల సంక్షేమానికి కెసిఆర్ అత్యంత ప్రాధాన్యతనిచ్చారు... కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



మెట్ పల్లి జూన్ 08 (విజన్ ఆంధ్ర ):
కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేదవారి ఇంటిలో ఆనందాన్ని చూడడానికి పేదవారి సంక్షేమాని కొరకు అహర్నిశలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కృషి చేశారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం రోజున మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి మండలం మరియు మెట్‌పల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులకు రూ.69,08,004/- (అరవై తొమ్మిది లక్షల ఎనిమిది వేల నాలుగు రూపాయలు) విలువైన 69 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు

విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



# ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు చేరవేయడమే లక్ష్యం

### సభల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, జూన్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో):
ప్రజా సమస్యల పరిష్కారం, వార్డుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం వేములవాడ మున్సిపాలిటీలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం 5, 6, 7, 8, 9, 10, 20వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.




### పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్ సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. దోమల నివారణ, అంటువ్యాధుల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

### ఇందిరమ్మ చీరల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా ఈ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

### చెత్త వేరు చేసి ఇవ్వాలి

పట్టణ పరిశుభ్రత కోసం తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. రోడ్లు, ఖాళీ స్థలాలు, మురుగు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. డ్రైనేజీల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని హామీ ఇచ్చారు.
నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు అవసరం పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. దీనివల్ల నీటి నిల్వలు పెరిగి భవిష్యత్తులో నీటి కొరత సమస్య తగ్గుతుందని వివరించారు. సమావేశాల్లో శ్రీనివాసులు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టున వైభవంగా జ్యేష్ఠాభిషేకం



మల్యాల, జూన్ 08 (విజన్ ఆంధ్ర):
జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి మరియు అర్చకులు అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది

## అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం



జూన్ 8 (విజన్ ఆంధ్ర)ముస్తాబాద్
పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "గ్రామాలకు వెళ్లుదాం" కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్‌ను ఎంఆర్పీఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వికలాంగులు, వృద్ధులు మరియు నిరుపేదలకు సేవలు అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న ఫౌండేషన్ సభ్యులను నాయకులు అభినందించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఫౌండేషన్ చేపడుతున్న సేవలను పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. సమాజ సేవలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సేవా సంస్థలు మరింత అభివృద్ధి చెందడం ద్వారా అవసరమైన వారికి మెరుగైన సహాయం అందుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ సదిమెల శోభారాణి, దొబ్బల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని తమ సేవా కార్యక్రమాల వివరాలను నాయకులకు తెలియజేశారు. సమాజంలో నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు అండగా నిలుస్తున్న అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్ సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు.

## కాలిపోయిన ఈత వణాన్ని పరిశీలించిన జువ్వడి కృష్ణారావు



మెట్ పల్లి జూన్ 08 (విజన్ ఆంధ్ర):
కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మునిసిపల్ అనుబంధ గ్రామమైన రేగుంటలో 15వ వార్డు లో ప్రమాదవశాత్తు ఈతవనం కాలిపోగా సోమవారం రోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు సందర్శించారు ఈతవనం కాలిపోవడం బాధాకరమని గీతా కార్మిక సోదరుల ఉపాధి కి ఇది విఘాతం అని అన్నారు బాధితులను ఆదుకోవాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా కోరారు ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట మెట్టుపల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి వైస్ చైర్మన్ నవీన్, కౌన్సిలర్ గుడికందుల అజయ్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవదల్ అధ్యక్షుడు నాయిని సురేష్ స్థానిక గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీ కల్పించాలి

### ప్రజావాణిలో టియూడబ్ల్యూజే ఐజేయు నాయకుల వినతి



జగిత్యాల ఆర్ సి జూన్ 08 (విజన్ ఆంధ్ర )
జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) పక్షాన సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదేశించాలని డిఈవో రాముకు సూచించారు. సమస్య తెలుపగానే తక్షణం స్పందించిన అదనపు కలెక్టర్ కు జర్నలిస్టులు యూనియన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారన్నారు. జర్నలిస్టు వృత్తినే సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల్ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ,సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, సభ్యులు రాజిరెడ్డి, గాండ్ల వేణు, మనోజ్, జగిత్యాల టౌన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి నారాయణరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అలిశెట్టి మదన్ మోహన్, లక్ష్మారెడ్డి, బుర్ర సత్య నారాయణ గౌడ్, క్రాంతి, రాజు నాయక్, భూషణం, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతులు

రాయికల్, జూన్ 8 (విజన్ ఆంధ్ర):
మండలంలోని కట్కాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ రాయికల్ ఎంపీపీ పడాల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో జగిత్యాల మండలం పోరండ్ల గ్రామ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలవగా, మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా విజేత జట్టుకు రూ. 30,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ. 20,000 నగదు బహుమతిని పడాల తిరుపతి అందజేశారు. క్రీడాకారులను అభినందిస్తూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార సరుకుల పంపిణీ...



రాయికల్, జూన్ 8 (విజన్ ఆంధ్ర):
మండలంలోని కట్కాపూర్ అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార సరుకులు పంపిణీ చేశారు. వేసవి సెలవులను జూన్ 15 వరకు పొడిగించిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్, మురుకులు అందజేశారు. అలాగే చిన్నారుల బరువులు, ఎత్తులు కొలిచి తల్లులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడీ టీచర్లు సంధ్యారాణి, నాగరత్న, రాధా, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్టు

### 4.05 కిలోల ఎండు గంజాయి స్వాధీనం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్-08(విజన్ ఆంధ్ర)
పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో 4.05 కిలోల ఎండు గంజాయితో ఓ మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద నుంచి సుమారు రూ. 2 లక్షల విలువైన గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రం చంద్రపూర్‌కు చెందిన ఆరే భాగ్యవతి అలియాస్ భాగ్య (41) బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తోంది. ఆమె భర్త ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, గత కొన్నేళ్లుగా కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత ఆరు నెలలుగా నాగపూర్ రైల్వే స్టేషన్‌లో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ నెల 6న నాగపూర్ రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసిన భాగ్య, దానిని బ్యాగులో దాచుకుని 7వ తేదీన రైలులో పెద్దపల్లి చేరుకుంది. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి అనుమానాస్పదంగా పరుగులు తీసింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటాడి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గంజాయిని సరఫరా చేసిన గుర్తు తెలియని వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిసింది. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారుఈ కేసులో నిందితురాలిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ జె. లక్ష్మణ్‌రావు, ఎస్ఐ జె. నరేష్, ఏఎస్ఐ ఆంజనేయరావు, పీసీ కె. సతీష్, డబ్ల్యూపీసీ శ్రీలతలను ఉన్నతాధికారులు అభినందించి రివార్డులు అందజేశారు

## లింగంపల్లిలో కొనుగోలు కేంద్రంలో పరిశీలన

వేములవాడ,జూన్ 08,( విజన్ ఆంధ్ర ):



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లో ని రిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు ఎంత తరలించారో ఆరా తీశారు. ఈ సందర్భంగా వర్షానికి ధాన్యం తడువగా, జిల్లా కలెక్టర్ తేమ యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తోవెంటనేమాట్లాడి. లారీలు సమకూర్చాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కొనుగోళ్లలో వేగం పెంచాలని, వెంట వెంటనే ధాన్యం తరలించాలని సూచించారు. కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు పంపాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం నిలువలకు అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ అబూబాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY
మంగళవారం 09 జూన్ 2026

## గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకుందాం.



కమాన్ పూర్ మే8(విజన్ ఆంధ్ర )
గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందామని నాగారం సర్పంచ్ పోనగంటి కుమార్ అన్నారు. నాగారం గ్రామంలో గ్రామ సభ పొనగంటి కుమార్ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నగరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేద్దామని పేర్కొన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఉన్నచో నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వోద్నాల శ్రీనివాస్.పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ మరియు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ రెవెన్యూ ఆర్ ఐ ప్రవంతి గారు అగ్రికల్చర్ కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి శాస్త్రవేత్త వెంకన్న, ఏ ఈ ఓ శ్వేత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ గారు మరియు లైన్మెన్ శ్రీధర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్ ఏఎన్ఎం శ్యామల గౌరీ ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు మహిళా సంఘాల వివోఏలు మాజీ సర్పంచ్ లు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతులకు ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు సేకరణ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతోనే సాధ్యమైంది



మల్యాల, జూన్ 08 (విజన్ ఆంధ్ర):
జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొనుగోలు ప్రక్రియ, సాధించిన ప్రగతిపై సుదీర్ఘంగా చర్చించారు.?ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో ఈ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం పది రోజులు ఆలస్యమైనప్పటికీ, రైతులు ఆందోళన చెందకుండా అధికారులు, యంత్రాంగాన్ని సమన్వయం చేశారని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి వరి దిగుబడి రికార్డు స్థాయిలో 30 శాతం అదనంగా వచ్చినప్పటికీ, అత్యల్ప సమయంలోనే కొనుగోలు ప్రక్రియను ముగించగలిగామని వెల్లడించారు.?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో నిరంతరం సమీక్షలు జరపడం వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. లారీల కొరత, హమాలీల సమస్యలు రాకుండా ఎమ్మెల్యే స్వయంగా ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించారని, రేయింబవళ్లు శ్రమించి 99 శాతం ధాన్య సేకరణ పూర్తి చేయించారని తెలిపారు?మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూశామని, రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, మల్యాల సర్పంచ్ జయప్రసాద్ మరియు కమిటీ వార్డు డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల సమస్యలు తీరుస్తాం

కమాన్ పూర్ జూన్ 8 (విజన్ ఆంధ్ర )
ప్రజా సమస్యలు తీర్చడమే ప్రధమ కర్తవ్యం అని కమాన్ పూర్ మండలం పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ గ్రామ పంచాయతీ పెంచికల్ పేట కమాన్పూర్ మండలంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజలందరికీ వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ గ్రామసభకు సర్పంచ్ పల్లె మాధవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గారు రెవెన్యూ కార్యాలయ సీనియర్ సహాయకులు, మెడికల్ ఆఫీసర్ , మరియు వివిధ శాఖల అధికారులు, ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్ , వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, ఎఫ్ఎ, జేఎల్ఎస్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు, రైతులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామసభలో ప్రభుత్వ ఫ్లాగ్షిప్ కార్యక్రమాలు, ఎస్ ఐ ఆర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎల్నినో సంసిద్ధత, వర్షాకాల ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, సాగునీటి నిర్వహణ, విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం తదితర అంశాలపై చర్చించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ ఎం ) రూల్స్--2026 గురించి ప్రజలకు వివరించి, ప్రతి ఇంటి వద్ద చెత్తను నాలుగు రకాలుగా వేరుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు

## జమ్మికుంటలో 11న రైతు సమ్మేళనం



జమ్మికుంట, జూన్08(విజన్ ఆంధ్ర).
రైతాంగానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయం కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 11న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . సోమవారం రోజున జమ్మికుంటలో స్థానిక బిజెపి నేతలతో రైతు సమ్మేళన ప్రోగ్రాం కు సంబంధించి సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (నాచురల్ ఫార్మింగ్ ) వైపు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జమ్మికుంటలో జరిగే రైతు సమ్మేళన కార్యక్రమానికి కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, తుర్పాటి రాజు, కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్ కుమార్, యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్, ఆకుల పోచయ్య, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ముత్యంపేటలో రజక సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల, జూన్ 08 (విజన్ ఆంధ్ర):
మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రజక సంఘ భవనాన్ని చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మేడిపల్లి సత్యం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. సమాజంలో రజకుల పాత్ర ఎంతో కీలకమైనదని, వారి సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రజక సంఘ సభ్యులు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామాల అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.భవన ప్రారంభోత్సవం అనంతరం రజక సంఘ సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, ముత్యంపేట గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు. మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పట్టణ అభివృద్ధే లక్ష్యం.. వార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### చైర్మన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ మల్లికార్జున స్వామి



జమ్మికుంట జూన్ 08(విజన్ ఆంధ్ర).
జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్య క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డ్ సభలను నిర్వ హిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు.సోమవారం 5, 7, 17, 18, 22, 25, 27 మరియు 30వ వార్డుల్లో నిర్వహించిన వార్డ్ సభల్లో వారు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే జల్ సంచయ్ -- జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో రైన్వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.వార్డుల్లో డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతుపవనాల సన్నద్ధత, తాగునీటి సరఫరా నిర్వహణ, నీటి నిల్వల నివారణ, పారిశుధ్య చర్యలు, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు మరియు నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన అభివృద్ధి, పారిశుధ్య పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్, ఐ. రమేష్తో పాటు కౌన్సిలర్లు యాట్ల సునీత అశోక్, ఫిరోజ్, బత్తు లక్ష్మణ్, కుతాడి తిరుపతి, శీలం శ్రీనివాస్, చందా రాజు, వార్డు అధికారులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు



## కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను మరోసారి పెంచి సామాన్యుడుపై భారం వేస్తుంది

విజన్ ఆంధ్ర :చిగురుమామిడి:

సామాన్యుల నడ్డి విరిచేలా పదేపదే ధరలు పెంచుతూ మోదీ ప్రభుత్వం మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్యతో కలిసి దేవేందర్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పేద ప్రజల నడ్డివిరిచేల వ్యవహరిస్తూ,ధనిక మిత్రుల ఖజానాను నింపడమే లక్ష్యంగా మోడీ ఫార్ములా పనిచేస్తుందని ఆరోపించారు.సామాన్య ప్రజల బాగోగులు ప్రభుత్వానికి పట్టడం లేదని,ద్రవ్యోల్బణంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఇప్పటికే నిత్యవసర సరుకులు పెంపుతో కుదేలవుతున్న సామాన్యుడు,మరోసారి బెంబేలెత్తిపోతున్నరన్నారు.వెంటనే పెంచిన గ్యాస్,పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరను తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఉంటుందని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమాల్ల రమణయ్య,వార్డు సభ్యుడు కొంకట బిక్షపతి,విజయ్,తదితరులు ఉన్నారు

## ముదిరాజ్ సంఘానికి ప్రొసీడింగ్ అందజేసిన సర్పంచ్ గండి నారాయణ



రుద్రంగి, జూన్ 8 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని పడమటి వాడ ముదిరాజ్ సంఘ సభ్యులు తమ మామిడి తోటకు బోర్ మోటార్ కావాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరగా స్పందించి బోర్ మోటార్ మంజూరు చేశారు.అట్టి ప్రొసీడింగ్ కాపీని సోమవారం స్థానిక సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ ముదిరాజ్ సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘానికి సంబంధించిన మామిడి తోట నిరులేక ఎండిపోతుందని బోర్ మోటార్ అవసరమని చెప్పిన వెంటనే నూతన బోర్ మోటార్ మంజూరు చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.నీటి సమస్య ఉందని చెప్పిన వెంటనే స్పందించి బోర్ మోటార్ మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ముదిరాజ్ సంఘ సభ్యులం ఎల్లవేళలా ఋణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ...

### - గ్రామంలో సమస్యల వెల్లువ.... పరిష్కరిస్తామన్న సర్పంచ్



రుద్రంగి, జూన్ 8 (విజన్ ఆంధ్ర):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గండినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. రెండు సంవత్సరాల ప్రజాపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం, సిలిండర్లు, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, పెన్షన్ చేయుత, మహిళలకు వడ్డీ లేని రుణాలు అలాగే ఫ్రీ బస్ వంటి పథకాలను ప్రజలకు అందించిన అందించామని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళికను అమలు చేస్తుందని ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. చిన్నారులను ప్రభుత్వ బడికి పంపించాలని, సర్కారు బడిలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించామని సూచించారు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో రుద్రంగి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండల ఎస్సై మోతిరామ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, వాహన నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు కారణమని హెచ్చరించారు. ఇందులో మహిళలే శ్రద్ధ చూపాలని ఇంట్లో నుండి మగవారు బైక్పై వెళ్తుంటే తప్పనిసరిగా హెల్మెట్ ఇవ్వాలని మహిళలకు తెలిపారు. ప్రజా సమస్యలను నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పుష్పలత, ఎంపీడీవో నటరాజ్, ఎస్సై మోతిరామ్, ఎంపీఓ రాజేశ్వర్, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, సంబంధిత అధికారులు ,వార్డు మెంబర్లు ,గ్రామస్తులుద పాల్గొన్నారు

# బడిబాట" గీతం ఆవిష్కరణ



### -- విద్యా వెలుగుల వైపు మరో ముందడుగు

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూన్ 08..

జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి చిన్నారి పాఠశాల బాట పట్టాలని, ప్రతి గ్రామం విద్యా వికాసానికి నిలయంగా మారాలని సంకల్పంతో రూపొందించిన “బడిబాట” ప్రచార గీతాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తనాజీ వాకడే పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్.ఎన్. ప్రశాంత్ రెడ్డి గీతాన్ని కలెక్టర్ గారికి సమర్పించారు.ఈ గీతం కేవలం ఒక పాట కాదు; ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే ఒక విద్యా ఉద్యమం. ప్రతి బాలబాలికను బడిలో చేర్పించి, నాణ్యమైన విద్య అందించాలనే సందేశాన్ని ఈ గీతం హృదయాలకు చేరవేస్తుంది.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా అశోక్ రెడ్డి , శ్రీనివాస్ వ్యవహరించారు. జడ్పీహెచ్ఎస్ ఒద్యారం పాఠశాలకు చెందిన పదవీ విరమణ పొందిన మాజీ మండల విద్యాధికారి శఎనుగు ప్రభాకర్ రావు కె.బి. శర్మ గరచయిత వెంకటేశ్వర్లు కృషితో ఈ గీతం రూపొందించబడింది.”ప్రతి ఇంటి నుండి ఒక అడుగు బడివైపు... ప్రతి గ్రామం నుండి ఒక అడుగు విద్యావైపు...” అనే సందేశంతో రూపొందిన ఈ గీతం జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంలో కీలక పాత్ర పోషించనుంది.”విద్యే శక్తి... విద్యే భవిష్యత్తు... బడిబాటే ఆ భవిష్యత్తుకు బంగారు బాట” అనే సందేశంతో జిల్లాలోని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి, తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది.

## ప్రజావాణి బాధితులకు జిల్లా కలెక్టర్

# భరోసా



కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో), జూన్ 8 :

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా కొనసాగుతోంది. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు.ప్రత్యేకంగా వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు సూచించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 144 దరఖాస్తులు అందాయి. జిల్లాలో 4, 6, 8, 10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామసభలు జరుగుతున్నాయి. ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సభల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఆటోలో వచ్చిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వకు అండగా..గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వ తన కుమారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసేందుకు ప్రజావాణికి హాజరయ్యారు. ఆటోలో వచ్చిన ఆమె పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు.తన కుమారులు తనను వేధిస్తున్నారని మల్లవ్వ విన్నవించగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మహిళా సంక్షేమ శాఖ అధికారిణి సరస్వతిని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అధికారులు గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించి, కుమారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మల్లవ్వ సమస్యకు పరిష్కారం లభించింది